

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 11 జూలై 2026 పేజీలు : 04


# రాయలసీమను పారిశ్రామికంగా ప్రథమ స్థానంలో నిలబెడతాం : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**రాయదుర్గం జులై 10 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని 15 వార్డులో రూ.9.70 లక్షలు, 18వ వార్డులో రూ.7.80 లక్షలతో సి సి రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాయలసీమ కరవుకు శాశ్వతం గా చెక్ పెట్టాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక కార్యాచరణ చేపట్టా రన్నారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులనిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. 2014-2019 మధ్యకాలంలో సుమారు రూ.12 వేలకోట్లు ఖర్చు చేయగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే మరో రూ.12 వేల కోట్లు కేటాయించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం కల్పిస్తూ ఈ ప్రాంతాన్ని వ్యవసాయం, ఉద్యానవన పంటలు, పరిశ్రమల పరంగా బలోపేతం చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి పని చేస్తున్నారని చెప్పారు. రాయలసీమలో సాగునీటి వనరుల విస్తరణవల్ల సుమారు రూ.లక్ష కోట్ల విలువైన హార్టికల్చర్ హబ్ గా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కడప ఉక్కు పరిశ్రమతో పాటు చిత్తూరు జిల్లాలో ఇటీవల పలు పారిశ్రామిక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషాదాయకమన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో బ్రాహ్మణి స్టీల్స్ పేరిట జమ్మలమడుగు సమీపంలో వేలాది ఎకరాల భూములను కేటాయించారన్నారు. ఏళ్ళు దాటినా అక్కడ పరిశ్రమ రాకపోవడంతో సదరు భూములను తాజాగా ప్రభుత్వం తిరిగి స్వాదినం చేసుకుందన్నారు. ఫలితంగా అక్కడ కొత్త పరిశ్రమల రాకకు మార్గం సుగమమైందన్నారు. ఇదే క్రమంలో రాయదుర్గం నియోజకవర్గంలో రూ.1,500 కోట్ల పెట్టుబడితో రెండు పరిశ్రమల విస్తరణ పనులకు త్వరలో భూమిపూజ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వీటికి అనుబంధంగా మరిన్ని పరిశ్రమలు కూడా రానున్నాయని, తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి చర్యల ఫలితంగా రాబోయే పదేళ్లలో రాయలసీమ ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా ఎదుగుతుందని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, ఉమ, పద్మశాలి డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ చేనేత డైరెక్టర్ ్నటకశాల హనుమంతు, మార్కెట్యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బండి భారతి, సుమలత, ప్రశాంతి, ధనర్జున, ఎల్లప్ప, పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావానికి ముందస్తు సన్నద్ధత అవసరం

- స్వల్ప కాలిక పంటలను రైతులు వేసుకోవాలి - పంటలు బెట్టగొట్టకుండా రైతులు రెండు మూడు రక్షక , తడులు ఇవ్వాలి

- రైతులకు పలువురు శాస్త్రవేత్తల సూచనలు - అనంతపురంలో ఏఎఫ్ ఏకాలజీ సెంటర్ లో ఎలినినో ప్రభావం పై సదస్సు




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు రవీంద్రనాథ్, ఎలమందరెడ్డి, ఆర్ఎఫ్ ఏ కాలేజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి తదితరులు

**అనంతపురం, జూలై 10 (ప్రభాతవార్త బ్యూరో):**

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది తక్కువ వర్షపాతం, దీర్ఘకాలిక వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల రైతులు ముందస్తు సన్నద్ధతతో వ్యవసాయాన్ని చేపట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. సూపర్ ఎలినినో ప్రభావం వల్ల ఎక్కువనష్టంవాటిల్లకుండా ఉలవలు, పెసలు, సజ్జలు లాంటి స్వల్పకాలిక పంటలు రైతులు వేసుకోవాలని, చెరువులు, చెక్ డ్యాములోని నీటిని వినియోగించుకుని పంట బెట్టకొట్టకుండా ఉండేందుకు రెండు, మూడు రక్షకతడులను ఇవ్వాలని, రిస్క్ తగ్గించుకొనే పంటలు, పండ్ల తోటల సాగుకు రైతులు చొరవ చూపాలని, తదితర సూచనలను సదస్సు లో పాల్గొన్న శాస్త్రవేత్తలు చేశారు.శుక్రవారం అనంతపురంలోని అక్సియన్ ఫ్రాటర్నా ఏకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన "అనంతపురం ప్రాంతంపై ఎల్‌నినో ప్రభావం" అంశంపై శుక్రవారం ఒకరోజు సదస్సులో ఈ మేరకు పలు సూచనలు చేశారు. ఆ డా. బండి వెంకటేశ్వర్లు, మాజీ డైరెక్టర్, ఐసీఏఆర్-క్రిడా, ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ఎల్‌నినో ప్రభావం రుతుపవనాల అనంతరం కూడా కొనసాగవచ్చని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు వాతావరణ మార్పులకు అనుగుణమైన పంటల సాగు విధానాలను అనుసరించాలని, ప్రభుత్వం సకాలంలో తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఒకే పంటపై ఆధారపడకుండా దీర్ఘకాల, మధ్యకాల, స్వల్ప కాల పంటలను సమన్వయంతో సాగు చేయాలని సదస్సు సిఫార్సు చేసింది. విత్తనాలు ఆలస్యమైతే ఉలవలు, పెసలు, మినుములు, చిరుధాన్యాలు వంటి కరువు తట్టుకునే పంటలను సాగు చేయాలని నిపుణులు సూచించారు. వ్యవసాయ పరిశోధన కేంద్రం (ఏఆర్ఎస్), రేకులకుంట ప్రధాన శాస్త్రవేత్త డా. ఎం. విజయ్ శంకర్ బాబు మాట్లాడుతూ తక్కువ వర్షాల పరిస్థితుల్లో పండ్ల తోటలను రక్షించేందుకు అత్యవసర రక్షణ నీటిపారుదల (ప్రొటెక్టివ్ ఇరిగేషన్) కల్పించడం అత్యంత కీలకమన్నారు. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా రైతులకు ప్రభుత్వ సహకారం అందితే తోటలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.ఏఎఫ్ ఏకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి. మల్లారెడ్డి మాట్లాడుతూ వాతావరణ మార్పుల వల్ల పెరుగుతున్న కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి గ్రామస్థాయిలో సమగ్ర ప్రణాళికలు అవసరమన్నారు. సమీకృత వ్యవసాయ విధానాలు, నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, శాస్త్రీయ సలహాలను రైతులకు విస్తృతంగా చేరవేయాలని ఆయన మిగతా 3 లో...

# డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే యువతకు ఉజ్వల భవిష్యత్

నషా ముక్త్ భారత్ అభియాన్‌లో జిల్లా కలెక్టర్, ఎస్పీ పిలుపు

డ్రగ్స్ వ్యక్తినే కాదు... కుటుంబాలను కూడా చిన్నాభిన్నం చేస్తాయి - జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

సాంకేతిక పరిజ్ఞానాన్ని విజ్ఞాన సాధనకే వినియోగించాలి - జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్







కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ , జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, అనంతరం కళాశాల నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

**ధర్మవరం టౌన్, జూలై 10 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో శుక్రవారం విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల మైదానం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించగా, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ...నేటివిద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, ఉన్నత లక్ష్యాలను సాధించడానికి మాత్రమే వినియోగించాలని సూచించారు. చదివే దశలోనే జీవిత లక్ష్యాన్ని నిర్ణయించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమించాలని పిలుపునిచ్చారు. పరీక్షల్లో ఆశించిన ఫలితాలు రాకపోయినా నిరాశ చెందకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. మత్తు పదార్థాలు, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి చెడు అలవాట్లు జీవితాన్ని ప్రమాదంలోకి నెడతాయని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ...డ్రగ్స్ ఒకవ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబాలను కూడా చిన్నాభిన్నం చేస్తాయని అన్నారు. 16ఏళ్లవయస్సు నుంచే దేశ స్వాతంత్రం కోసంపోరాడి, 23ఏళ్లకే అమరుడైన భగత్ సింగ్ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1972 లేదా 100 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత శ్రీ సత్యసాయి జిల్లాను నిర్మించేందుకు ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప, టూటౌన్ సీఐ జయనాయక్, మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గం ఇంచార్జ్ హారీష్‌బాబు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసు అధికారులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# అత్యాధునిక రైతు బజార్‌కు భూమి పూజ







భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు

**శ్రీ సత్యసాయి జిల్లా, జూలై 10, ప్రభాతవార్త ప్రతినిధి**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు, పుట్టపర్తి పట్టణప్రజల చుట్టుపక్కలప్రాంతాల రైతుల చిరకాలస్వప్నం సాకారమవబోతోంది. పుట్టపర్తిపట్టణంలో నూతనంగా నిర్మించ తలపెట్టినరైతుబజార్ నిర్మాణస్థలంలో ఈరోజు శుక్రవారం శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నూతన రైతు బజార్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని ఇప్పటికే గుర్తించడం జరిగిందని తెలిపారు. ఎటువంటి పరిపాలనాపరమైన లేదా సాంకేతికపరమైన ఆటంకాలు లేకుండా, అన్ని రకాల అత్యాధునిక మౌలిక వసతులతో అత్యంత వేగంగా నిర్మాణ పనులను పూర్తి చేసి, వీలైనంత త్వరగా ప్రజలకు, రైతులకు దీనిని అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో పుట్టపర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలో భాగంగా ఈ అత్యాధునిక రైతు బజార్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా పట్టణ ప్రజలకు నిత్యం తాజా కూరగాయలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, గ్రామీణ ప్రాంత రైతులు తాము పండించిన పంటను మధ్యవర్తులు లేదా దళారుల ప్రమేయం లేకుండా, నేరుగా వినియోగదారులకే అమ్ముకుని గిట్టుబాటు ధర పొందేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈభూమిపూజ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎడి హాఫిజుల్లా,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు,పుట్టపర్తి తహసీల్దార్ సంహిత, మార్కెట్ కమిటీ చైర్మన్ పూల శివ ప్రసాద్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మార్కెటింగ్ శాఖ సిబ్బంది, రైతు సంఘాల నాయకులు మరియు పుట్టపర్తి పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆధునిక రైతు బజార్ ఏర్పాటు కానుండటం పట్ల పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు, రైతు లోకం తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులు ఓటును కోల్పోవద్దు..

- సర్ ప్రక్రియపై నిర్లక్ష్యం వీడాలి - జూలై 14 తుది గడువు - సర్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ - జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



ప్రత్యేక ఓటర్లపై సుడిగాలి పర్యటన చేసిన జిల్లా కలెక్టర్

**అనంతపురం, కలెక్టరేట్ జులై 10 ప్రభాతవార్త**

క్షేత్రస్థాయిలో సర్ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2026 ప్రక్రియను శుక్రవారం జిల్లాకేంద్రంలోని పలుప్రాంతాలలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయాసచివాయ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వార్డులలో విధులునిర్వర్తిస్తున్న బిఎల్ ఓ లపనితీరునుపరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని బిఎల్ఓలు బిఎల్ఎలతో మాట్లాడుతూ ఈనెల 14 సర్ ప్రక్రియ తుది గడువు ముగుస్తుందని అందువల్ల ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా సమన్వయంతో ఈ ప్రక్రియను వేగవంతంగా గడువులోగా పూర్తిచేయాలని సూచించారు.ప్రస్తుతం తమసొంత ఊరిలో అందుబాటులో లేని వారు ఇటీవల ఇల్లు మారిన కుటుంబాలు లేదా ఓటర్ లిస్ట్‌లో పేర లేదని ఆందోళనచెందుతున్న అర్హులైనఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకునేవిధంగాఅవసరమైన మేరకు చర్యలు తీసుకొని తగిన సమాచారాన్నిఅందించి అలాంటి వారిని గుర్తించి పూర్తి వివరాలతో ఆన్లైన్ లో ఎన్యుమరేషన్ చేయాలని తెలిపారు. నగరంలోని 45 వార్డ్ పరిధిలో ఉన్న 168 ,169, 170 , 171 పోలింగ్ కేంద్రాల ఓటర్లను కలిసి సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిఎల్ఏ లతో పాటు ఇతర ఉద్యోగ సిబ్బందిని మరింతగా ఏర్పాటుచేసిప్రత్యేకసమావేశం నిర్వహించి రెండు రోజుల్లోగా పూర్తిస్థాయిలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ ఓ లు జోష్న, కృష్ణవేణి ,శ్రావణి, బి ఎల్ ఏ నాగభూషణం వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుగ్గయ్య చౌదరి, మునవ్వర్,నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11, 12వ తేదీలలో ఎస్ఐఆర్ పై ప్రత్యేక డ్రైవ్..

- జిల్లాలో బిఎల్ఓలు, డిఆర్డిఏ, మెప్మా సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ, ఆశావర్కర్లు, ఆయా శాఖల సిబ్బంది ఇందులో పాల్గొనాలి.. - జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ వెల్లడి

**అనంతపురం, జులై 10 (ప్రభాత వార్త బ్యూరో)**

జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై ఈనెల 11, 12వ తేదీలలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయడానికి, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, పూరించడంలో వారికి సహకారం అందించి, పూరించిన వాటిని కలెక్షన్ ద్వారా బిఎల్ఓకి అందేలా చర్యలు తీసుకోవడం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఉన్న 2,226 పోలింగ్ కేంద్రాల పరిధిలో బిఎల్ఓలతో పాటు డిఆర్డిఏ, మెప్మా సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ, ఆశావర్కర్లు, ఆయా శాఖల సిబ్బంది ఇందులో పాల్గొంటారన్నారు. బూత్ స్థాయి అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం, ఫారాలను పూరించేందుకు సహకరించడం, పూరించిన వాటిని తప్పనిసరిగా బిఎల్ఓకి అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.బిఎల్ఓలతోపాటు వివిధ శాఖల సిబ్బంది వారి ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించి ఎన్యుమరేషన్ ఫారాలను నింపేలా చేసి బిఎల్ఓలకు చేరేలా సహకారం అందించనున్నా రని తెలిపారు. అలాగే బిఎల్ఓలకు పలు శాఖల జిల్లా అధికారుల సిబ్బందిని, ఈఆర్ఓలకు, ఎఈఆర్ఓలకు పలువురు అధికారులను సపోర్టింగ్ కొరకు కేటాయించి ప్రాధాన్యతగా సర్ కార్యక్రమం పూర్తికి సహకరించే విధంగా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.అలాగే అనంతపురం అర్బన్ పరిధిలో ఒక్కో బిఎల్ఓకు అదనంగా ఐదు మంది సిబ్బందిని కేటాయించడం జరుగుతుందని, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, పూరించడంలో వారికి సహకారం అందించి, పూరించిన వాటిని కలెక్షన్ ద్వారా బిఎల్ఓకి అందేలా చర్యలు తీసుకోవడం చేయాలన్నారు.



శనివారం, ఆదివారం రోజుల్లో ఆయా శాఖల సిబ్బంది అందరూ వారి పరిధిలో వీలైనంతమంది ఓటర్లతో ఎన్యూమరేషన్ ఫారాలను నింపేలా చేసి వాటిని బిఎల్ఓలకు అందించేలా చూడాలన్నారు. జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి వారిని కూడా సర్ కార్యక్రమంలో విస్తృతంగా భాగస్వాములు చేసి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. నిర్లక్ష్యం వహించే అధికారులు బిఎల్వోలపై చర్యలు తప్పక ఉంటాయని తెలిపారు.

# వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్న ప్రజా ప్రతినిధులు

- నేతలకే మొదట కౌన్సిలింగ్ ఇవ్వాలని ఎస్పీని కోరా
- నేతల భాషను సోషల్ మీడియా ప్రసారం చేస్తే సమాజానికి చేటు చేసిన వారు అవుతారు
- రిజర్వేషన్ పోరాట సమితి నేతల బిసి నాగరాజు ఆవేదన



రిజర్వేషన్ పోరాట సమితి నేతల బిసి నాగరాజు

**అనంతపురం, జులై 10 ప్రభాతవార్త బ్యూరో**

ప్రజా ప్రతినిధులే వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్నారని, రౌడీలను పెంచి పోషించే ప్రజా ప్రతినిధులకు మొదట కౌన్సిలింగ్ ఇవ్వాలని అనంతపురం జిల్లాఎస్పీని క లిసి కోరినట్లు రిజర్వేషన్ పోరాట సమితి నేతల బిసి నాగరాజు డిమాండ్ చేశారు. ఇష్టాను సారం తిట్టుకునే నాయకులకే ఎమ్మెల్యేలు, ఎంపి టికెట్లను, ప్రధాన పార్టీల నేతలు చంద్రబాబునాయుడు, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. నేతలు ఇష్టాను సారం నోటికి వచ్చినట్లు మాట్లాడే వారి ప్రెస్‌మీట్లను మీడియా బాయ్‌కాట్ చేయాలని సమాజానికి నష్టం చేకూర్చే విధంగా ప్రజా ప్రతినిధులు నోటికొచ్చినట్లు మాట్లాడితే ఆ భాషను సోషల్ మీడియా యదావిధిగా ప్రసారం చేస్తే సమాజానికి నష్టం చేసిన వారు అవుతారని ఈ విషయంలో సోషల్ మీడియా బాధ్యతగా వ్యవహరించాలని బిసి నాగరాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం ఇచ్చిన తర్వాత అక్కడే విలేకర్లతో మాట్లాడారు. జిల్లా కేంద్రమైన అనంతపురం ఎస్పీ, కలెక్టర్ లాంటి ఉన్నత స్థాయి అధికారులతోపాటు మిగతా 4 లో...

# ఈ దొంగ రూటే సపరేటు...!

- షాపింగ్ మాల్స్ టార్గెట్
- మూడు రాష్ట్రాల్లో 33 కేసులు నమోదు
- అంతర్రాష్ట్ర అనంత పోలీసులకు చిక్కి



పట్టుబడిన దొంగతో పోలీసు అధికారులు

**అనంతపురం క్రైమ్ జూలై 10 ప్రభాతవార్త**

ఈ దొంగ రూటే సపరేటుగా ఉంది. సాధారణంగా చోరీలు చేసే దొంగలు ఇళ్లల్లో, దుకాణాల్లో, పెద్ద బంగ్లాల్లో, చోరీలు చేయడం సాధారణంగా జరుగుతుంది. దొంగతనాలకు పేద ధనిక అనే తారతమ్య భేదాలు లేకుండా ఎక్కడబడితే అక్కడ విలువైన సొమ్మును, నగదును దోచుకెళ్లడం సాధారణ విషయం. అయితే ఈ దొంగ మాత్రం పేదలు కష్టపడి సంపాదించిన సొమ్మును ఆశించకుండా కేవలం ధనిక వర్గాలకు చెందిన సొమ్ములను మాత్రమే చోరీలు చేస్తూ విలాసవంతమైన జీవితానికి అలవాటుపడ్డాడు.. ఈ అంతర్రాష్ట్ర దొంగ చివరకు అనంతపురం వన్ టౌన్ పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ మేరకు అనంతపురం నగరంలోని డిఎస్పి కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ మహబూబ్ బాషా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చోరీలకు సంబంధించిన పలు వివరాలను వెల్లడించారు. అనంతపురంలో ఖిధూమ్‌ఖి స్టైల్ దొంగ అరెస్ట్ అయ్యాడు. అతని నుండి పోలీసులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ధూమ్ సినిమా తరహాలో షాపింగ్ మాల్స్ లో దొంగతనాలకు పాల్పడే దొంగను అనంతపురం పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి దొంగతనానికి ఉపయోగించే ఇనుపరాడ్లను, కట్టర్లను, ఓ కారుతో పాటు 3 నంబర్ ప్లేట్లను, ఐదు లక్షల 25 వేల నగదును, కొన్ని మాస్క్ లను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పి మహబూబ్ బాషా మిగతా 4 లో...

# దేశ సేవకుడా అందుకో జోహార్లు

- అమరుడు సీఆర్పీఎఫ్ ఎస్సై రవీంద్రారెడ్డికి ఘన నివాళి - అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్. - సైనిక లాంచనాలతో స్వగ్రామం దిగువ గంగంపల్లిలో వీర జవాన్ కు అంత్యక్రియలు. - పార్థివ దేహం పై జాతీయ జెండా కప్పి జోహార్లు అర్పించిన సిఆర్పిఎఫ్ సైనికులు

**గోరంట్ల జులై 10 ప్రభాత వార్త**

దేశ భద్రత కోసం దేశ సరిహద్దు ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ హస్తమించిన నువ్వు దేశం కోసం చేసిన సేవలు ఉదయిస్తాయని దేశ ప్రజల గుండెల్లో నువ్వు చిరస్థాయిగా నిలుస్తావని వీర జవాన్ రవి చంద్రారెడ్డి పార్థీవ దేహం ముందు జోహార్లు అర్పించారు దేశభక్తులు.జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన గోరంట్ల మండలం దిగువ గంగంపల్లికి చెందిన సీఆర్పీఎఫ్ ఎస్సై ఎనుముల రవీంద్రారెడ్డికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మిగతా 3 లో...





పార్థివ దేహంపై జాతీయ జెండా కప్పిన జవాన్లు, నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.

02ATP10.qxd:02ATP10.qxd 11/07/26 10:51 PM Page 1



# టీడీపీ సభ్యత్వమే కుటుంబానికి భరోసా

- ప్రమాద బీమా కింద రూ.5 లక్షల బీమా పత్రాల పంపిణీ

రాయదుర్గం జులై 10 ప్రభాతవార్త



బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ చేస్తున్న కాలభరత్

రాయదుర్గం పట్టణంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లడ్డు ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా కింద మంజూరైన రూ.5 లక్షల బీమా పత్రాలను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు గారి తనయుడు కాలవ భరత్ అందజేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ రూ.100 చెల్లించి పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకి పార్టీ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ బీమా ద్వారా లడ్డు ఇస్మాయిల్ మరణానంతరం రూ.5 లక్షల బీమా మొత్తం నామినీ ఖాతాలో జమ కావడం పార్టీ సభ్యత్వం ద్వారా లభించే భరోసాకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శి అగ్రహారం కిరణ్ కుమార్,కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్ ఛైర్మన్ పూజారి శివ, క్లస్టర్ ఇంఛార్జి ఇనాయత్, జామీల్ ఖాన్, సనావుల్ల, ఘోర ఖలందర్,జీలాన్ ఖలందర్, ఆటో వెంకటేశులు, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడు నాగేపల్లి వెంకటేశులను పరామర్శించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

కనేకల్లు జులై 10 ప్రభాతవార్త



టిడిపి నాయకుల పరామర్శించిన కాలువ

తెలుగుదేశం పార్టీ నాయకుడు నాగేపల్లి వెంకటేశులు అనారోగ్యంతో కనేకల్లు క్రాస్ ఆర్డిటి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేపల్లి వెంకటేశుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని కోరారు. నాగేపల్లి వెంకటేశులు త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ కన్వీనర్ లాలెప్ప ముజ్జు చాంద్ భాష తదితరులు పాల్గొన్నారు.

# కరువు భత్యం, డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలి

- ఏపిటీయఫ్1938 శెట్టూరు మండల శాఖ డిమాండ్

శెట్టూరు, జులై 10 ప్రభాతవార్త



ఏపీటీయఫ్ మండల కమిటీ నాయకులు

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీయఫ్1938) మండల శాఖ ఆధ్వర్యంలో రెండో రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ముదిరాజు వన్నూరు స్వామి, ప్రధాన కార్యదర్శి దాసరి మురళి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కరువు భత్యం (డీఏ) పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను చెల్లించాలని, అలాగే పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కళ్యాణదుర్గం, కంబదూరు ట్రెజరీలకు చెందిన ఉద్యోగులకు ఇప్పటివరకు ఒక్క డీఏ బకాయి కూడా జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ డీఏ బిల్లులు సమర్పించుకునే అవకాశం కల్పించి, ఉపాధ్యాయులకు బకాయిలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ పరీక్ష నుంచి మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదటి రోజే 130 మంది సభ్యులు నమోదు కావడం హర్షణీయమని తెలిపారు. మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఏపీటీయఫ్ 1938 మండల శాఖ 24 7 అందుబాటులో ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఇన్‌కమ్ ట్యాక్స్, ఈఫైలింగ్, హెల్త్ కార్డు వంటి సమస్యల పరిష్కారంలో ముందుండి సేవలందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేశులు, చెన్నకేశవులు, బి. రామకృష్ణ, నీలకంఠంతో పాటు మండల నాయకులు ఈరన్న, సిద్ధ గంగప్ప, వీరభద్ర, విష్ణువర్ధన్, ఉమా మహేష్, మారుతి, మల్లికార్జున, వన్నూరు స్వామి, మోహన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యనకల్లులో టిడిపి యువ నాయకుడు హారీష్ మృతి

నివాళులర్పించి ఆర్థిక సాయం అందించిన పాలబండ్ల శ్రీరాములు



ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జులై 10 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల పరిధి లోని యనకల్లు గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన 22 సంవత్సరాల యువ టిడిపి నాయకుడు హారీష్ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. హారీష్ మరణవార్త తెలుసుకున్న కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పాలబండ్ల శ్రీరాములు వెంటనే యనకల్లు గ్రామానికి చేరుకున్నారు. మృతుడు హారీష్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్ర గాఢ సంతాపం తెలియజేస్తూ ధైర్యం చెప్పారుపాలబండ్ల శ్రీరాములు బాధిత కుటుంబానికి తక్షణ ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీ ఎల్లప్పుడూ హారీష్ కుటుంబానికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లాల్ స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేశులు, డీలర్ శివప్ప, చిన్న వెంకటేశులు, అభిషేక్, క్లస్టర్ ఇన్చార్జి వన్నూరుస్వామి, కోనాపురం మల్లి స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని హారీష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన యువకుడు

బెలుగుప్ప జూలై 10 ప్రభాతవార్త

బెలుగుప్ప మండలం, దుద్దేకుంట గ్రామానికి చెందిన గొరవ నాగభూషణ, కొడుకు గొరవ మధు వయస్సు 25 సంవత్సరాలు, ఇప్పటికి రెండు సంవత్సరాల క్రితం బిటెక్ కంప్లీట్ చేసుకుని అప్పటినుంచి ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తూ ఉద్యోగం రానందున జీవితంపై విరక్తి చెంది క్షణికావేశంలో తలకు ప్లాస్టిక్ కవర్ చుట్టుకొని గొంతుకు తాడు బిగించుకొని ఈరోజు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. మధు తండ్రి నాగభూషణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెలుగుప్ప పోలీస్ స్టేషన్ SHO, హెడ్ కానిస్టేబుల్ వన్నూరు స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇసుక డంపింగ్ సీజ్



ఇసుక డంపింగ్ ను సీజ్ చేస్తున్న తాసిల్దార్ సూర్యప్రతాప

రాయదుర్గం జూలై 10 ప్రభాతవార్త

రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామ రెవెన్యూ పొలంలో అక్రమంగా నిల్వచేసిన ఇసుకనురాయదుర్గం మండల తహసిల్దార్ సీట్ చేశారు శుక్రవారం స్థానిక ప్రజల నుండి అందిన సమాచారం మేరకు తనికి నిర్వహించ గా మల్లాపురం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబరు 117లో అక్రమంగా నిల్వ ఉంచబడిన వి ప్రకాష్ రెడ్డి తండ్రి చంద్ర నారాయణ రెడ్డి, హోసూరు కి చెందిన సుమారు 40 ట్రాక్టర్ లోడ్ల ఇసుకను సీజ్ చేసి స్వాధీనం చేసుకొని, పల్లె పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కి స్వాధీనపరిచినట్లు అనంతరం కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ధర్మవరంలో గంజాయి ముఠావాల్చల్...!



గంజాయి ముఠా దాడిలో గాయపడిన ఉత్తరప్రదేశ్ వాసులు

**డబ్బు ఇవ్వాలంటూ ఉత్తరప్రదేశ్ వాసులపై దాడి...!**

ధర్మవరం, జూలై 10, ప్రభాతవార్త

ధర్మవరంలో గంజాయి ముఠా ఉత్తరప్రదేశ్ కు చెందిన యువకులపై దాడిచేసిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... ఉత్తరప్రదేశ్ నుంచి కొందరు యువకులు ధర్మవరంకు కూలిపనులకు వచ్చి కేతిరెడ్డికాలనీలో నివాసముంటున్నారు. వారు సిమెంట్ పలకలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు గంజాయి ముఠా ఉత్తరప్రదేశ్ కు చెందిన యువకుల వద్దకు వెళ్లి వారితో ప్రతివారం డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారు నిరాకరించడంతో ఉత్తరప్రదేశ్ కు చెందిన రియాఉద్దీన్, కిశోర్, నూరుద్దీన్ మరో ఇద్దరిపై దాడి చేశారు. దీంతో గమనించిన స్థానికులు అడ్డుకుని తిరగబడటంతో పరారయ్యారన్నారు. ఇది వరకే గదిలో చార్జిం గ్ పెట్టిన ఉత్తరప్రదేశ్ చెందిన యువకుని సెల్ఫోన్ దొంగలించారు. తెలుసుకున్న ఆ యువకుడు అడిగితే ఇవ్వకుండా వారి వద్ద నుంచే డబ్బులు వసూళ్ల చేసి సెల్ ఫోన్ ఇచ్చారని స్థానికులు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో గంజాయిముఠా ఆగడాలు అధికకమయ్యాయని వీరిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు



విద్యార్థులకు బోధన అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు మెరుగైన విద్యాబోధన..!

# కావేటి గురుమూర్తి సేవలకు ప్రశంసలు

ధర్మవరం రూరల్ జులై 10 ప్రభాతవార్త

విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో బోధనలో ఎలాంటి రాజీ పడకుండా, ప్రతి చిన్నారికి మెరుగైన విద్యా బోధన అందిస్తున్నారు. ధర్మవరం మండల పరిధిలోని తిప్పేపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కావేటి గురుమూర్తి. ఈ పాఠశాలలో ప్రస్తుతం కేవలం ఏడుగురు విద్యార్థులు మాత్రమే చదువుతున్నప్పటికీ, వారందరికీ నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వారి సామర్థ్యానికి అనుగుణంగా బోధన నిర్వహిస్తున్నారు. తెలుగు, ఆంగ్లం, గణితం వంటి అంశాల్లో సులభ పద్ధతులు, ఆటల ద్వారా నేర్పిస్తూ చదువుపై ఆసక్తిని పెంపొందిస్తున్నారు.తరగతి గదిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు, బోధనోపకరణాలను స్వయంగా తయారు చేసి వినియోగిస్తున్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత దృష్టి సారించడం వల్ల వారి చదువు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం గణనీయంగా పెరిగినట్లు గ్రామస్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారు.ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంచేందుకు గురుమూర్తి చేస్తున్న కృషి అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. విద్యార్థుల సంఖ్య కంటే విద్యా నాణ్యత ముఖ్యమనే సందేశాన్ని తన పనితీరుతో చాటుతున్నారని కొనియాడుతున్నారు."ప్రతి విద్యార్థి విజయం సాధించాలన్నదే నా లక్ష్యం. పిల్లల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించడం ఉపాధ్యాయుడిగా నా బాధ్యత" అని ప్రధానోపాధ్యాయుడు కావేటి గురుమూర్తి తెలిపారు. ఏడుగురు విద్యార్థులతోనే ఆదర్శ విద్యా వాతావరణాన్ని సృష్టిస్తూ, ప్రభుత్వ పాఠశాల కూడా ఉత్తమ ఫలితాలను సాధించగలదని తిప్పేపల్లి ప్రాథమిక పాఠశాల నిరూపిస్తోంది.

# ఏడు మంది పేకాటరాయుళ్లు అరెస్ట్ రూ.19,950నగదు స్వాధీనం



అరెస్ట్ అయిన వారితో ఎస్సై కృష్ణవేణి, పోలీస్ సిబ్బంది

**అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు : ఎస్సై కృష్ణవేణి**

తాడిమర్రి జూలై 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని మర్రి మేకల పల్లి గ్రామ సమీపంలో రహస్యంగా నిర్వహిస్తున్న జూద కేంద్రంపై ఎస్సై కృష్ణవేణి తమ సిబ్బందితో దాడులు నిర్వహించి ఏడు మంది జూదరులను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 19950, రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గురువారం రాత్రి 10 గంటల సమయంలో మర్రిమేకలపల్లి గ్రామ శివార్లలో జూదం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందిందని వెంటనే సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి దాడి చేయగా పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన వారిని వెంబడించి ఏడుమంది ని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. అరెస్ట్ చేయబడిన నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణవేణి తెలిపారు.

# అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయండి ట్రాన్స్కో సిజిఎం సంపత్

బత్తలపల్లిలో పుట్టపర్తి,కదిరి డివిజన్ల సిబ్బందితో సమీక్ష



ట్రాన్స్కో ఉన్నతోద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న ట్రాన్స్కో సిజిఎం

బత్తలపల్లి, జులై 10 ప్రభాతవార్త

గృహ అవసరాలకు, విద్యుత్ వినియోగదారులకు సరఫరా అవుతున్న విద్యుత్తులో అంతరాయాలు కలగకుండా చూడాలని ట్రాన్స్కో సిజిఎం సంపత్ ట్రాన్స్కో ఉన్నతాధికారులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లి లోని ఆర్కే కళ్యాణమండపం లో పుట్టపర్తి కదిరి డివిజన్లో ట్రాన్స్కో ఉన్నతోద్యోగులు, విద్యుత్ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీజీఎం సంపత్ మాట్లాడుతూ పవర్ సప్లైలో అంతరాయలు తగ్గించాలని,ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కలిగి ఉండాలని, ట్రాన్స్కో ఉద్యోగుల పట్ల ప్రజలు మంచి భావనతో కలిగి ఉండేలా చూడాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టేలా చూడాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో 24 గంటల విద్యుత్ సరఫరా (ఆర్డిఎస్ఎస్) పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. గృహ వినియోగదారులలో పీఎం సూర్యాఘర్ స్కీం పట్ల అవగాహన పెంచడానికి సమావేశాలు నిర్వహించాలని సూచించారు.గ్రామాలలో లోవోల్టే లేకుండా చూడాలన్నారు. అనంతరం



సమీక్ష సమావేశంనకు హాజరైన పుట్టపర్తి, కదిరి డివిజన్ల ట్రాన్స్కో ఉన్నతోద్యోగులు, విద్యుత్ కాంట్రాక్టర్లు

బత్తలపల్లిలోని జూబ్లీహిల్స్లో బత్తలపల్లి ట్రాన్స్కో ఏఈ శివయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కరెంటోల్ల జనబాట కార్యక్రమంలో ట్రాన్స్కో సిజిఎం, ట్రాన్స్కో ఉన్నతోద్యోగులు పాల్గొన్నారు. సమీక్ష సమావేశంలో సత్యసాయి జిల్లా ట్రాన్స్కో ఎస్ఇ మోసస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శివరాములు, కృష్ణదేవరాయులు, శ్రీధర్, భూపతి, పుట్టపర్తి కదిరి డివిజన్ల ఏడీఈలు, బత్తలపల్లి ట్రాన్స్కో ఏఈ శివయ్యతో పాటు కదిరి పుట్టపర్తి డివిజన్లలోని ఏఈఈలు, విద్యుత్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# ఆపిలేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం



కుందుర్పి మండలం ఆపిలేపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి పాల్గొన్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు

కళ్యాణదుర్గం, జూలై 10 ప్రభాతవార్త

కుందుర్పి మండలం ఆపిలేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 1వ తరగతి విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 23 మంది విద్యార్థులకు సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాసం చేయించి విద్యారంభం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రాజా మొదటి తరగతి విద్యార్థులకు పలకలు, నోట్‌బుక్స్, పెన్సిళ్లను బహుమతిగా అందజేశారు. అనంతరం ప్రభుత్వం అందజేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని, చిన్నారులను మొబైల్ ఫోన్లు, టెలివిజన్‌లకు దూరంగా ఉంచి చదువుపై దృష్టి సారించేలా తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరి, సురేష్, లోకేష్, రాజా, జయశ్రీ, లక్ష్మన్న, శివప్రసాద్, రేణుకమ్మ, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రజకులకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి

- రాష్ట్ర చైర్‌పర్సన్ సావిత్రి



రాష్ట్ర చైర్‌పర్సన్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, జూలై 10 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా రజకులకు ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను అమలు చేస్తూ వారి సమస్యలను పరిష్కరించేందుకు రజక ఆకాంక్ష సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రజక వెల్ఫేర్ మరియు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి పేర్కొన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటిదాకా రాష్ట్రస్థాయిలో ఐదుచోట్ల సభలు నిర్వహించామన్నారు. ప్రస్తుతం ఈ నెల 12న గుత్తిలోని విరూపాక్షిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో సభను నిర్వహిస్తున్నామన్నారు. రజకుల సంక్షేమం కోసం, వారి అభ్యున్నతి కోసం సభలో తీర్మానాలు చేస్తామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి రజకులు పెద్దసంఖ్యలో తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, సంఘం జిల్లా అధ్యక్షుడు దేవేంద్రప్ప, స్థానిక అధ్యక్షుడు కిరణ్, చెర్లపల్లి సురేష్, తిప్పడు శీన, నాగేంద్ర, మల్లికార్జున, శ్రీనివాసులు, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే వినియోగంలోకి ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్..!

- ల్యాబ్‌కు రసాయనాలు, మెయింటనెన్స్‌కు త్వరలోనే బడ్జెట్ కేటాయింపు
- వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ

**వార్త ప్రభావం**



ఉరవకొండ ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌లో ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడు సిబ్బంది

ఉరవకొండ, జూలై 10 ప్రభాత వార్త

ఉరవకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలోగల ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ త్వరలోనే వినియోగంలోకి రానుందని ఈ మేరకు వ్యసాయశాఖ రాష్ట్ర డైరెక్టర్ ఆదేశించారని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన అగ్రి ల్యాబ్‌ను ఏవో బి.రామకృష్ణుడు సిబ్బందితోపాటు పరిశీలించారు. ఈనెల 3వ తేదీన 'వార్త'లో 'అగ్రి టెస్టింగ్ ల్యాబ్ మూతపడినట్లేనా..?!' అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో అధికారులు స్పందించారు. అగ్రి ల్యాబ్‌కు మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు అనలిస్టుగా, యం.ప్రియాంక జూనియర్ అనలిస్టు ఫర్ సీడ్స్, యం.రామన్న జూనియర్ అనలిస్టు ఫర్ ఫర్టిలైజర్ గా విధులు నిర్వహిస్తారన్నారు. ల్యాబ్‌కు అవసరమైన రసాయనాలు, మెయింటెనెన్స్‌కు సంబంధించి బడ్జెట్ త్వరలో విడుదలవుతుందని తెలిపారు. నకిలీల నివారణ, సమీకృత సేవలు (మట్టి, నీరు), నాణ్యత ప్రమాణాలు పాటించడం అగ్రి ల్యాబ్ ముఖ్య ఉద్దేశమన్నారు. ల్యాబ్‌లో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల నాణ్యతను పరిశీలించి రైతులు నష్టపోకుండా చూడాలన్న లక్ష్యానికి అనుగుణంగా కార్యకలాపాలు కొనసాగుతాయన్నారు. ల్యాబ్‌లో రైతు, ట్రేడ్, రైతు సేవా కేంద్రాల నమూనాలు, యాక్ట్ శాంపిళ్లు పరీక్షించడం జరుగుతుందని ఏడీఏ ఎస్.సత్యనారాయణ వివరించారు. కాగా ఉరవకొండతోపాటు జిల్లాలోని గుత్తి, తాడిపత్రి, నార్పలలోని అగ్రి టెస్టింగ్ ల్యాబుల్లోనూ ఇదివరకటి తరహాలో కార్యకలాపాలు కొనసాగనున్నట్లు సమాచారం.

# 16న చేళ్ళగురికిలో గవిమఠం భూముల కౌలుకు బహిరంగ వేలం

- గవిమఠం సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్

ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న గవిమఠం సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్

కర్నాటక రాష్ట్రం రూపణగుడి (హుబ్లి) తాలుకా చేళ్ళగురికి గ్రామంలోని వివిధ సర్వే నంబర్లలోగల ఉరవకొండ గవిమఠ సంస్థానానికి చెందిన 22.40 ఎకరాల భూమిని కౌలుకు ఇవ్వడానికిగాను ఈనెల 16వ తేదీన గురువారం చేళ్ళగురికి గ్రామంలోని హనుమంతరాయస్వామి ఆలయంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని గవిమఠ సంస్థానం సహాయ కమీషనర్, మేనేజర్ గంజి మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ చేళ్ళగురికిలో సర్వే నంబర్ 111బిలో 3.35 ఎకరాలు, 114బిలో 19.05 ఎకరాల భూమిని 3 సంవత్సరాలు (16-07-2026 నుండి 16-07-2029 వరకు) కౌలుకు ఇవ్వడానికి వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనదలచిన పాటదారుడు 10,000 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలం ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పాడిన పాట మొత్తంను చెల్లించాల్సి ఉంటుందని అలా చెల్లించని పక్షంలో కట్టిన డిపాజిట్‌ను ఫర్ఫిట్ చేసి సదరు భూమిని మరల వెంటనే వేలం వేయడం జరుగుతుందని తెలిపారు. కౌలు సమయంలో సంభవించే అతివృష్టి, అనావృష్టి దోషాలకు, ఇతర మానవాతీత కష్టములకు మఠం బాధ్యత వహించదని స్పష్టం చేశారు. కౌలు మధ్య కాలంలో ప్రభుత్వం కౌలు భూమిని అమ్ముటకు ఉత్తర్వులు జారీ చేస్తే భూమిని అమ్ముటకు మఠం అధికారులకు పూర్తి అధికారం ఉంటుందన్నారు. మఠానికి బాకీ ఉన్నవారు. లావాదేవీలు కల్గినవారు వేలంలో పాల్గొనరాదని, ప్రతి సంవత్సరం భూమిలో ప్రవేశించడానికి ముందుగానే గుత్త మొత్తం మార్చినెల 31వ తేదీలోపు చెల్లించాల్సి ఉంటుందని అలా చెల్లించని పక్షంలో ఏప్రిల్ నెలలో తిరిగి బహిరంగ వేలం వేయడం జరుగుతుందన్నారు. కౌలుదారులు మఠం భూమిని ఇతరులకు సబ్ లీజుకు ఇవ్వరాదని అలా ఇస్తే భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. కౌలు భూమిలో బావులు, త్రవ్వడం, బోర్లు వేయడం, మట్టి తీయడం, నిర్మాణాలు, ప్లాట్లుగా మార్చడం లాంటి పనులకు పాల్పడరాదని కేవలం వ్యవసాయానికి మాత్రమే వినియోగించాల్సి ఉంటుందని ఏసీ గంజి మల్లికార్జున ప్రసాద్ స్పష్టం చేశారు.

# మహిళలను మోసం చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజనప్రసాద్

గుత్తి, జూలై 10 ప్రభాతవార్త



నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని కర్నూల్ రోడ్డులో ఉన్న కోళ్ల ఫారం కాలనీలో పలువురు మహిళలను ఇంటి పట్టాలు ఇప్పిస్తానని చెప్పి లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన శివగంగాధర్ అనే వ్యక్తిపై అధికారులు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజనప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో నివాసం ఉండే ఎల్లమ్మ అనే మహిళ ద్వారా శివగంగాధర్ దాదాపు 5 లక్షల రూపాయలను ఆ ప్రాంత మహిళలతో వసూలు చేశాడని ఆరోపించారు. ఇప్పటికైనా అతడిపై తగు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో నిరాహార దీక్షలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు అడవిరాముడు, శివశంకర్, అంజి, హేమంత్, ఎల్లమ్మ, ఈరన్న, కాశీం, తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం

బెళుగుప్ప జూలై 10 ప్రభాతవార్త

బెళుగుప్ప మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్య అధికారి డాక్టరు ప్రియాంక డిప్యూటీ పారా వైద్య అధికారి నీలకంఠ గారి అధ్యర్యంలో కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ప్రతి నెల 10వ తేదీన జరగాలని కొన్న అంశాలపై చర్చించికొన్నారు కుష్టు వ్యాధి వచ్చిన వారికి అంగవైకల్యం కాకుండ ఉండడం కోసం పుండు ఉన్న గాయాలును నీటి యందు 30నిమిషాలు వుంచి తరువాత ఆ గాయాన్ని రాయి తో తిక్కిందానికి కొద్దిగా కొబ్బరి నూనెను రాసి కట్టు కట్టుకొని కొన్ని రోజులకు ఆ గాయాలు మాని వ్యాధి ఉన్న వారికి అంగవైకల్యం కలగకుండా ఉంటుంది ఎక్యూవగా వైకల్యం ఉన్న వారికి పింఛను కూడా మంజూరు చేయడం జరుగుతుందని అని తెలిపారు.



# మత ఘర్షణలకు వైసిపి పన్నాగం

## జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అనవసర విమర్శలు చేస్తే మూల్యం తప్పదు

### జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్

**అనంతపురం వైద్యం జులై 10 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తున్నంతకాలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ భవిష్యత్తు లేదని నిర్ణయించుకున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎలాగైనా రాష్ట్రంలో మత ఘర్షణలు సృష్టించాలని పన్నాగం పన్నుతున్నారు. అందులో భాగంగా శాంతి కాముకులైన క్రైస్తవులను రెచ్చగొట్టే కుట్ర వైకాపా పన్నుతోందని ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్ విమర్శించారు. ఏలూరులో దళిత క్రైస్తవ శంఖారావం పేరుతో జడ శ్రావణ్ సభ ఏర్పాటు చేశారు. ఈ సభను అందరూ జాగ్రతగా పరిశీలన చేస్తే.. ప్రధాన వక్తలు ఎవరూ కూడా దళితుల గురించిగానీ, క్రైస్తవుల గురించిగానీ, దళిత క్రైస్తవుల గురించిగానీ... వారి సంక్షేమం గురించి గానీ మాట్లాడారా? అందరూ పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేయడమే అజెండాగా పెట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ మీద అభ్యంతరకర భాషలో మాట్లాడారు. దీన్ని బట్టే పవన్ కళ్యాణ్ ని లక్ష్యంగా చేసుకొని కొన్ని ముఠాలు పని చేస్తున్నాయి. ఎందుకు అంటే దేశంపట్ల బాధ్యతతో, దేశ సమైక్యత సమగ్రతల గురించి బలంగా మాట్లాడుతున్న నాయకుడు పవన్ కళ్యాణ్. సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని బలంగా చెబుతున్న నాయకుడు పవన్ కళ్యాణ్. సనాతన ధర్మం అంటే గిట్టని వ్యక్తులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఘర్షణలు సృష్టించే పనిలో ఉన్నారన్నారు. రావణ్.. శ్రావణ్.. ప్రకాష్ రాజ్ ముగ్గురితో తాడేపల్లి ప్యాలెస్ కు ఉన్న క్యాష్ బంధం ఏమిటో నిగ్గు తెలుస్తామన్నారు. ఒక చెట్టు కింద ప్లీడర్ కి పాతిక కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలన్నారు. కర్ణాటకలో మత ఘర్షణలు రేపే ప్రయత్నంలో ధర్మస్థలి లో బొక్క బోర్లా పడ్డ ప్రకాష్ రాజ్ ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ లో మత ఘర్షణలు రేపే నీచానికి ఒడిగట్టాడని దుయ్యబట్టారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ పై అనవసర విమర్శలు చేసినా.. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించినా.. మత ఘర్షణలు సృష్టించే ప్రయత్నం చేసిన వైకాపాకు భారీ మూల్యం తప్పదని టిసి వరుణ్ హెచ్చరించారు.

# వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## - ప్రత్యేక విద్యుత్ అదాలత్‌లో రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి




విధ్యుత్ అదాలత్ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి

**పామిడి, జులై 10 ప్రభాతవార్త**

వినియోగదారుల సమస్యల పరిష్కారమే విధ్యుత్ అదాలత్ లక్ష్యం అని ప్రత్యేక విధ్యుత్ అదాలత్ చైర్‌పర్స న్ రిటైర్డ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి పేర్కొన్నారు. విధ్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేధిక ఆధ్వర్యంలో పట్టణంలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం నందు శుక్రవారం ప్రత్యేక విధ్యుత్ అదాలత్‌ను నిర్వహిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విధ్యుత్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అనంతరం వినియోగదారుల నుండి వినతులను స్వీకరించిన రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి వాటి పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక విధ్యుత్ అదాలత్ ఆర్థిక సభ్యులు మధుకుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాసబాబు, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి, ఏఈ మధుసూదన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ సేవకుడా అందుకో జోహార్లు

మొదటిపేజీ తరువాయి...



జవాన్ కుటుంబ సభ్యులకు జెండా యూనిఫామ్ అందజేస్తున్న దృశ్యం

ఘనంగా నివాళులర్పించారు. పుట్టపర్తి మండలం పెడబల్లి వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన అంతిమయాత్రలో పాల్గొన్న ఆయన, ప్రత్యేక వాహనంలో స్వగ్రామానికి తరలిస్తున్న రవీంద్రారెడ్డి పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి, పూలమాల వేసి నివాళులర్పించారు. రవిచంద్ర రెడ్డి జమ్మూ కాశ్మీర్లో కుల్ గావ్ జిల్లా శ్రీనగర్ ప్రాంతంలో సిఆర్‌పిఎఫ్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ మృతి చెందాడు. దీంతో ఆయన పార్టీ దేహాన్ని అక్కడ నుంచి విమానం ద్వారా బెంగళూరు తరలించి అక్కడ నుంచి పుట్టపర్తికి అనంతరం స్వగ్రామమైన గోరంట్ల మండలం దిగువ గంగంపల్లికి 12 మంది సియర్ పిఎఫ్ సైనికులు ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అక్కడ "అమర్ హై... అమర్ హై... సీఆర్పీఎఫ్ ఎస్సై రవీంద్రారెడ్డి" అంటూ నినాదాలు మారుమోగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ రక్షణకోసం ప్రాణత్యాగంచేసిన రవీంద్రారెడ్డి మృతి అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన త్యాగందేశానికి చిరస్మరణీయమని కొనియాడారు. రవీంద్రారెడ్డి కుటుంబానికి ఇది తీరని లోటని పేర్కొంటూ, దేశ ప్రజలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. వీర జవాన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పుట్టపర్తి నుంచి ప్రత్యేక వాహనం పెడబల్లి చేరుకోగానే గోరంట్ల ఎస్ఐ రామచంద్ర తన సిబ్బందితో స్వాతం పలుకుతూ స్వగ్రామం వరకు వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జనార్ధన్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, శంకర్ రెడ్డి లతో పాటు మండల టీడీపీ కన్వీనర్ సాగర్, సొసైటీ అధ్యక్షుడు విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీ శ్రీరామ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య, టీడీపీ నాయకులు నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావానికి ముందస్తు సన్నద్ధత అవసరం

**మొదటిపేజీ తరువాయి...** సూచించారు. పరిశోధనా సంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రైతుల సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సులో రూపొందించిన సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలో వాతావరణ పంటల బీమాను, పి. ఏం. పసలుబీమాను పగడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఓ ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. ఎలినినో ప్రభావం సమయంలో రైతుల ఇబ్బందులు దృష్టిలోఉంచుకొని పశుగ్రాసంపంపిణీ, జొన్న, సజ్జ, కంది లాంటి సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుంటామని చెప్పారు. రైతుల్లో అవగాహన పెంచేందుకు శాస్త్రవేత్తలు, భాగస్వామ్య సంస్థలతో కలిసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం పండ్ల తోటల శాస్త్రవేత్త తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్యారిస్‌లోని మత్స్యకారులు ఎలినినో కుపేరు పెట్టారని, నైరుతి ఈశాన్య రుతు పవనాలకు కూడా ఎలినినో అడ్డంకులు సృష్టించేఅవకాశం ఉందని చెప్పారు. పండ్ల తోటల రైతులు ముందస్తు చర్యలు తీసుకుంటే ఏలినో ప్రభావం ఏర్పడిన పెద్ద నష్టం వాటిల్లదని అని చెప్పారు. ప్రభావంసదస్సులో ఐ.సి.ఏ.ఆర్. మాజీ డైరెక్టర్ డా.బండి వెంకటేశ్వర్లు, బెంగళూరు ఐ.ఐ.ఎస్.ఈ రిటైర్డ్ ప్రొఫెసర్ డా. ఎన్.హెచ్. రవీంద్రనాథ్, ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము మాజీడీన్ డా.టి. యలమందారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సాల్ రెడ్డి, శాస్త్రవేత్తలు డా.బి.ఎస్.సుష్మ (ఐఐఎస్‌సీ), డా. ఎం. విజయ్ శంకర్ బాబు, డా. జి. నారాయణస్వామి, డా. సి. రాధాకుమారి (ఏఆర్ఎస్, రేకులకుంట), రెడ్స్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ భానుజా, డా. చంద్రాయుడు (కేవీకే, కళ్యాణదుర్గం), డా. హెచ్.ఎస్. నాయక్ (ఎల్ఆర్ఎస్, సిద్ధరాంపురం), నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ అనూరాధ, జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ, ఏపీఎంఐపీ, రైతు సాధికార సంస్థ, డబ్ల్యూఎంఎ, ఫౌండేషన్ ఫర్ ఎకాలజికల్ సెక్యూరిటీ, సే ట్రీస్, సీసీడీ, రెడ్స్, జన జాగృతి, తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అరుణోదయ సాంస్కృతిక ఉద్యమ నాయకుడు కామ్రేడ్ నాగన్నకు విప్లవ జోహార్లు !



జోహార్లు అంటూ నినాదాలు చేస్తున్న నాయకులు

**అనంతపురం, జులై 10 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ పరిధిలో కక్కలపల్లి గ్రామం కామ్రేడ్ రఫూఫ్ కాలనీలో శుక్రవారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో తెలంగాణ అరుణోదయ సంస్కృత సమాఖ్య రాష్ట్ర నాయకులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ నాగన్న ఈనెల మూడో తారీఖున ఖమ్మంలో అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా సంస్మరణ సభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి, అరుణోదయ కామ్రేడ్ నాగన్నకు విప్లవ జోహార్లు, ప్రజా కలలు వర్ధిల్లాలి, ఫాసిస్ట్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుదాం, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వర్ధిల్లాలి, అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు. అరుణోదయ జిల్లా నాయకులు ముత్యాలు, రాజేష్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ.. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వ్యవస్థాపక సభ్యులుగా ఉంటూ గత 50 సంవత్సరాలుగా అరుణోదయ సాంస్కృతిక ఉద్యమం, విప్లవ ఉద్యమంలో కొనసాగుతూ పీడిత ప్రజల గొంతునై ప్రజల వానిని పాటల రూపంలో ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయడంలో ముందు వరుసలో ఉండేవారన్నారు. ఆయన ఎమర్జెన్సీ కాలంలో కూడా పార్టీలో పని చేశారని గుర్తు చేశారు. ఆయన మరణం అరుణోదయ సాంస్కృతిక ఉద్యమానికి, విప్లవ ఉద్యమానికి తీవ్ర నష్టం ఆయన ఆశయాలను మనం అందరం ముందుకు తీసుకెళ్లడం ద్వారానే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారము అవుతామని తెలియజేశారు. ఐఎఫ్టియు నగర అధ్యక్షులు దావీద్, ఐఎఫ్టియు నగర ఉపాధ్యక్షులు నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సంస్కృతి సమాఖ్య కమిటీ సభ్యులు అనిల్, వన్నూర్ గౌతమి ఉమాదేవి జయమ్మ ఎఫ్టియు కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, నరసప్ప, కదిరప్ప రామంజి రామచంద్ర దాదుబీ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# అడిగిన వారందరికీ ఉపాధిని కల్పించండి - ఎంపిడిఓ భాస్కర్

**శింగనమల, జులై 10 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

మండల వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ ఎంప్లాయిమెంట్ అండ్ లైవ్‌లీవుడ్ మిషన్ (వికసిత్ భారత్ జీ రాంజీ పథకం) సమర్ధవంతంగా అమలు చేయాలని ఎంపిడిఓ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంరద్భంగా ఎంపిడిఓ భాస్కర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన కుటుంబాలకు ఏటా కల్పించే వంద రోజుల నుంచి 125 రోజులకు పని దినాలను చూపించాలన్నారు. ఇప్పటికే జలధార కార్యక్రమం 100 శాతం గ్రౌండ్ లెవెల్ అయినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపిఓ భాగ్యలక్ష్మి, ఈసీ దామోదర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# జడ్పిసిఇఓను కలిసిన డిడిఓ శకుంతల

**అనంతపురం సిటీ, జులై 10 ప్రభాతవార్త**



జడ్పి సిఇఓకు పుష్పగుచ్ఛం అందిస్తున్న డిడిఓ శకుంతల

అనంతపురం డివిజన్ డిడిఓగా శకుంతల శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సత్య సాయి జిల్లా కదిరి ఏపిడిగా పని చేస్తున్న శకుంతల అనంతపురం డివిజన్ డిపిఓగా బదిలీ అయ్యారు. తన కార్యాలయంలో డిడిఓగా బాధ్యతలు చేపట్టిన శకుంతల అనంతరం జడ్పి సిఇఓ విజయలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్పి సీఈఓ విజయలక్ష్మికి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జడ్పి సిఇఓ విజయలక్ష్మి మాట్లాడుతూ.. సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని డిడిఓ శకుంతలకు సూచించారు. అదే విధంగా డిడిఓ శకుంతలను పలువురు అధికారులు, కార్యాలయసిబ్బంది స్వాగతం పలికారు.

# భాష్యం విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఎన్నికలు

**అనంతపురం న్యూటౌన్, జూలై 10 ప్రభాతవార్త**



ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్థులు

అనంతపురం నగరం హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల భాష్యం పాఠశాలలో విద్యార్థి ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికలు సార్వత్రిక ఎన్నికల తరహాలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సమాజానికి సేవ చేయాలని ఆయన మాట్లాడుతూ.. భారత దేశంలో ఓటు హక్కుకు ఉన్న ప్రాముఖ్యతను, మ్యానిఫెస్టో అంటే ఏమిటి రాజకీయాల్లో యువత యొక్క ప్రాముఖ్యత, రాజకీయాల్లోకి యువత రావాల్సిన అవసరం ఉందని కొనియాడారు. చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సమాజం పట్ల దేశం పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలని దేశ భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జెడ్ఈఓ రవివర్మ మాట్లాడుతూ భాష్యం విద్యాసంస్థలో పిల్లలకు అన్ని రంగాలలో ప్రావీణ్యం పొందడానికి తర్ఫీదు ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జెడిఓ రవివర్మ ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్ఎం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# జిల్లా డిస్ట్రిక్ స్కూల్ గేమ్స్ సెక్రటరీ కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**అనంతపురం న్యూటౌన్, జులై 10 ప్రభాతవార్త**

జిల్లాలోని ప్రభుత్వ జిల్లాపరిషత్, మున్సిపల్ పాఠశాలలో పనిచేయుచున్న పాఠశాల సహాయకులు (ఫిజికల్ డైరెక్టర్లు), పియిటిలు 2026-27నకు సంబంధించి అండర్-14, అండర్-17, అండర్-19, సంబంధించి జిల్లా డిస్ట్రిక్ స్కూల్‌గేమ్స్ సెక్రటరీకొరకు దరఖాస్తులుకోరుచున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు దారులకు తప్పనిసరిగా కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి వుండాలి, పాఠశాల సహాయకులు (ఫిజికల్ డైరెక్టర్లు) పియిటీలు అర్హతలతోపాటు బయోడేటా పూర్తి చేసిన (ఫిజికల్ డైరెక్టర్లు) పియిటీలు ఆన్ లైన్‌లో ఈ నెల 13లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యలయంలో 14తేదిలోపు సమర్పించాలని ఇతర వివరాల కొరకు డిఈవో బ్లాగ్‌లో చూడవచ్చని తెలియజేశారు.

# విశేష అలంకరణలో శివపార్వతులు

**తాడిపత్రిఅర్బన్, జూలై 10 ప్రభాతవార్త**



పార్వతీదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం ,బుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలోని శివపార్వతులు శుక్రవారం విశేష అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం అర్చకులు ఎం.యోగానందకుమార్ శర్మ, రామకృష్ణ శర్మలు బుగ్గ రామలింగేశ్వరస్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూల మాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా పార్వతీదేవి అమ్మవారిని అర్చకులు మహేష్ శర్మ, రవిశర్మ, సహదేవశర్మ, శంతన్‌శర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాన్ని దొంగలించిన వ్యక్తి అరెస్ట్



పట్టుబడిన దొంగను చూపుతున్న పోలీసులు

**తనకల్లు, జూలై 10 ప్రభాతవార్త**

తనకల్లు మండలం పి.రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన డి.గంగాధర్ అనే వ్యక్తికి చెందిన ద్విక్రవాహనాన్ని దొంగలించిన నిందితుడు కంచర్ల వెంకటరావును శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గురువారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో కొక్కంటి క్రాస్ వద్ద ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో పార్క్ చేసి ఉన్న హీరో స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్‌ను గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించడం జరిగిందన్నారు. బాధితుడు గంగాధర్ ఫిర్యాదు మేరకు ఆర్‌టిజిఎస్ 360 పోర్టల్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. అత్యాధునిక ఆర్‌టిజిఎస్ 360 సాంకేతిక వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి దొంగిలించిన ద్విచక్ర వాహనాన్ని కొన్ని గంటల్లోనే స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# సర్ ప్రక్రియపై పార్టీ నాయకులతో సమావేశం



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**యల్లనూరు, జూలై 10 ప్రభాతవార్త**

ఓటు హక్కు నమోదు సవరణలు మరియు కొత్త ఓటర్ల నమోదు సర్ ప్రక్రియపై బిఎల్ఏ, వివిధ పార్టీ నాయకులతో తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ సింధూ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారత ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమం అర్హత లేని నమోదులు, నకిలీ ఎంట్రీలు చట్ట బద్ధ పత్రాలు లేకుండా నివసిస్తున్న వారి పేర్లు ఓటరు జాబితాలో చేరకుండా గుర్తించడం ద్వారా ఎన్నికల వ్యవస్థను కాపాడివారమవుతారన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి చనిపోయిన వారి పేర్లు లేదా ఇతర ప్రాంతాలకు మారిన పేర్లను తొలగించడం కావున ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి భారత పౌరుడి పేరు జాబితాలో ఉండేలా పార్టీ నాయకులు అప్రమత్తంగా పనిచేయాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాము. బిఎల్ఏలు టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజనేయులు, రామకృష్ణారెడ్డి, దొడ్లో హనుమయ్య, వైకాపా మండల కన్వీనర్ శంకర్, వైకాపా బూత్ ఇన్‌చార్జ్ మల్లి, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత ఐ.టి.ఐ కౌన్సెలింగ్ షెడ్యూల్

**అనంతపురం న్యూటౌన్, జూలై 10 ప్రభాతవార్త**

ఉపాధి కల్పన, శిక్షణ శాఖ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఐ.టి.ఐ.లలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి మెరిట్ ఆధారంగా కౌన్సెలింగ్ కార్యక్రమం 13-07-2026 నుండి 15-07-2026వరకు ప్రభుత్వ ఐ.టి.ఐ. (బాలూరు)లో నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ ఐటిఐ జిల్లా కన్వీనర్, ప్రిన్సిపాల్ తెలియజేశారు. కావున దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు క్రింద ఇచ్చిన మెరిట్ ప్రకారం ఒరిజినల్ ధృవపత్రాలు, ఒక సెట్ జిరాక్స్‌తో తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజేశారు. ఈ నెల 13న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు 1వ ర్యాంకు నుండి 306 ర్యాంకు వరకు జిపిఎ 10 నుంచి 6.7 వరకు మొత్తం 306 మంది విద్యార్థులకు, మధ్యాహ్నం 1:30 నుంచి సాయంత్రం 5:00గంటల వరకు 306 ర్యాంకు నుండి 652వ ర్యాంకు వరకు జిపిఎ 6.6 నుంచి 5.3 వరకు మొత్తం 346 మంది విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈ నెల 15న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు 1217వ ర్యాంకు నుండి 1501 ర్యాంకు వరకు జిపిఎ 3.8 నుంచి 01 వరకు మొత్తం 285మంది విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మొత్తం విద్యార్థులు 1501 మంది విద్యార్థులకు కౌన్సిలింగ్‌కు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు తమకు కేటాయించిన తేదీ, సమయానికి ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని, నిర్ణీత సమయానికి హాజరు కాని అభ్యర్థుల విషయమై సెలెక్షన్ కమిటీ తీసుకునే నిర్ణయమే తుది నిర్ణయంగా పరిగణించబడుతుందని తెలియజేశారు.

# ఈనెల 14లోగా ఓటర్ల డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

## -బిఎల్ఓ, బిఎల్ఏలకు సూచించిన తహశీల్దార్ బాలమ్మ




మాట్లాడుతున్న తహశీల్దార్ బాలమ్మ

**పుట్లూరు, జూలై 10 ప్రభాతవార్త**

ఈనెల 14లోగా ఓటర్ల జాబితాకు సంభందించి డిజిటలైజేషన్ పూర్తి చేయాలని తహశీల్దార్ బాలమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం మండలంలోని బిఎల్ఓ, బిఎల్ఏలతో తహశీల్దార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పుట్లూరు మండలంలో సర్-2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పురోగతిపై పలు సూచనలు ఇచ్చారు. సర్-2026 ప్రక్రియలో భాగంగా బూత్‌ల మ్యాపింగ్, ఇంకా పూర్తి కావాల్సి ఉన్న ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు అవసరమైన సూచనలు అందించగా, బిఎల్ఓలు, ఏజెంట్లు తమ సందేహాలు, సూచనలను వెల్లడించారు. వాటిపై చర్చించి తగిన మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 14తో గడువు ముగియనున్న నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో మిగిలి ఉన్న డిజిటలైజేషన్, మ్యాపింగ్ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రతి బిఎల్ఓ, సూపర్‌వైజర్ సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా సర్-2026 ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మండలంలో 39పోలింగ్ కేంద్రాల్లో 31,261 మంది ఓటర్లు ఉండగా ఇప్పటికే 27,255 మంది ఓటర్లను డిజిటలైజేషన్ చేయడం జరిగిందని, మిగిలిన వాటిని గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఓటు హక్కు చాలా విలువైనదని ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా భాధ్యతాయుతంగా పనిచేయాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ బాష, బిఎల్ఓలు, బిఎల్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - తహశీల్దార్ ఉషారాణి

**పెద్దవడుగూరు, జూలై 10 ప్రభాతవార్త**



తహశీల్దార్ ఉషారాణి

ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దవడుగూరు మండలంలో ఈ నెల 11, 12వతేదీలు శనివారం, ఆదివారం నిర్వహించనున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఉషారాణి తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పెద్దవడుగూరు మండలంలో మొత్తం 37,416 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 30,970 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేయడం జరిగిందన్నారు. ఇంకా 6,446 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పెండింగ్‌లో ఉందన్నారు. అందువల్ల మండలంలోని ఓటర్లందరూ ఈ స్పెషల్ క్యాంపెయిన్ దినాలను సద్వినియోగం చేసుకొని తమ వద్ద ఉన్న సంబంధిత ఫారాలు, అవసరమైన పత్రాలను తమ పరిధిలోని బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ)లకు అందజేసి కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించాలని తహశీల్దార్ తెలియచేశారు.

# భార్యను హత్య చేసిన కేసులో భర్త అరెస్టు

**కదిరి, జులై 10 ప్రభాతవార్త**



అరెస్టు అయిన గంగరాజు (ఫైల్‌ఫోటో)

కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 8న భార్య సునీత(38), గొంతు కోసి హత్య చేసిన ఘటనలో భర్త రంగరాజు (40) శుక్రవారం అరెస్టు చేసినట్లు పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. మృతురాలి చెల్లెలు కావేటి అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా కుటాగుల రైల్వే గేట్ సమీపంలో నింధితున్ని అరెస్టు చేసి హత్యకుఉపయోగించిన కత్తి, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. నింధితున్ని న్యాయస్థానంలో హాజరు పర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారన్నారు. అధికారుల ఆదేశాలతో గంగరాజుపై రౌడీ షీట్ నమోదు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.


**CHANGE OF NAME**

I, **GHEE QUMAR SULTHANA** (old Name) W/O **GHEE JAHEER BASHA,** R/o 6/2/155-1, Kovur Nagar Anantapur, Anantapur(D), AP-515001, have changed my New name to **GHEE QUMAR SULTANA,** hence forth I will be known as **GHEE QUMAR SULTANA** (NewName) W/o GHEE JAHEER BASHA.

**CHANGE OF SURNAME**

I, Chakala Suresh (Old Name) residing at D.No.16-480, Sri Satya Sai Hospital, Prashanthi Gram, Puttaparthi, Sri Satya Sai District, AP. That I have changed my Name and Surname Chakala Suresh (old name) to **KRISHNAPURAM SURESH** (New Name) Hence forth my name will be called as **KRISHNAPURAM SURESH** for all purposes.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
RASMECC-61058, 2వ అంతస్తు, జూడియో షాపింగ్ మాల్ పైన, కళ్యాణదుర్గం రోడ్, అనంతపురము-515 004. E-mail: sbi.61058@sbi.co.in

**27-07-2026 వాహనాలు ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

మా రుణగ్రహీతకు చెందిన దిగువ తెలిపిన వాహనాలు (కార్లు) "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "ఉన్నది ఉన్నట్లు స్థితిలో" ఇ-వేలం కొరకు ఇ-కొటేషన్ కోరబడుచున్నది. అనంతపురము, RASMECC-61058 కు అనుసంధానించబడిన మా శాఖ ద్వారా ఈ వాహనాలకు ఫైనాన్స్ చేయబడింది. రుణాల EMIలు చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున బ్యాంక్ వాహనాలను స్వాధీనం చేసుకున్నది మరియు దిగువ తెలిపిన తేదీన ఈ వాహనాలను ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించినది.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & ఖాతా నెం. | వాహనం నం. & మేక్ | రిజర్వు ధర & బయానా | ఇ-వేలం, సమయం |
|---|---|---|---|---|
| 1 | శ్రీమతి సుధా వసుధారాణి, A/c No: 42171714019 | వాహనం నం.: AP40BU5598<br>మేక్ : మారుతి సుజుకి<br>మోడల్ : ఎర్టిగా స్మార్ట్ హైబ్రిడ్ ZXI+ & 2024<br>ఛాసిస్ నం. : MA3BNC72SRA733745<br>ఇంజిన్ నం. : K15CN7331127 | రూ. 7,90,000/-<br>EMD-79,000/- | ఉదయం 11-00 నుండి మధ్యాహ్నం 1-00 గంట వరకు |
| 2 | శ్రీమతి సుధా ఉమా మహేశ్వర రావు, A/c No: 42095977040 | వాహనం నం.: AP40BU9396<br>మేక్ : మారుతి సుజుకి<br>మోడల్ : ఫ్రాంక్స్ టర్బో & 2023<br>ఛాసిస్ నం. : MBHKWD43SPE111668<br>ఇంజిన్ నం. : K10CP7001819 | రూ. 7,00,000/-<br>EMD-70,000/- | ఉదయం 11-30 నుండి మధ్యాహ్నం 1-00 గంట వరకు |

నియమ నిబంధనలు: 1) వాహనాలు రిజర్వ్ ధర కంటే తక్కువకు వాహనం విక్రయించబడవు. 2) గెలుపొందిన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (10%+15%)ను వెంటనే చెల్లించవలెను మరియు మిగిలిన మొత్తాన్ని అమ్మకం జరిగిన 07 రోజులలోగా చెల్లించాలి. చెల్లింపులో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు అప్పటికే చెల్లించిన మొత్తం జప్తు చేయబడుతుంది. 3) ఎటువంటి కారణం తెలియజేయకుండా వేలాన్ని రద్దు చేయుటకు/ వాయిదా వేయుటకు బ్యాంక్ వారికి హక్కు కలదు. 4) బ్యాంక్ పనివేళల్లో తనిఖీ చేసుకునేందుకు వాహనం అందుబాటులో ఉంటుంది. 5) వాహన రిజిస్ట్రేషన్ చేసుకొనే బాధ్యత గెలుపొందిన బిడ్డరుది మాత్రమే, బ్యాంక్ కు తిరిగి టెండర్ వేయకూడదు. 6) తదుపరి వివరాల కోసం సంప్రదించండి: అధీకృత అధికారి, SBI, RASMECC-61058, అనంతపురం, సెల్ నంబర్లు: చీఫ్ మేనేజర్: 9438652232, మేనేజర్: : 9493571447 & 9492946359 (రికవరీ ఏజెంట్). 7) షెడ్యూల్ చేసిన ఇ-వేలం ముగింపు సమయం చివరి 05 నిమిషాలలో బిడ్ వేస్తే ప్రతిసారి 05 నిమిషాల అపరిమిత పొడిగించబడును మరియు బిడ్డింగ్ తదుపరి కొనసాగుతుంది. 8) పాల్గొనడానికి అభ్యర్థన / కెవైసి పత్రాలు / EMD చెల్లింపు రుజువు మొదలైనవాటిని సమర్పించడానిక / అప్‌లోడ్ చేయడానికి చివరి తేదీ: 27-07-2026 ఉ॥ 10-30 గం॥ల వరకు. 9) బిడ్డర్లు రిజర్వు ధర కంటే కనీసం రూ. 5000/- అధనంగా బిడ్డింగ్ మొత్తాన్ని పెంచాలి. 10) ఇ-వేలం అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ : www.sbi.co.in / web/sbi-in-the news/auction-notice. లో ఇచ్చిన లింక్‌ను రిఫర్ చేయండి మరియు రిజిస్ట్రేషన్, బయానా, వేలం వివరాల మొదలైన వాటి కోసం సర్వర్ ప్రొవైడర్ M/s PSBalliance వారి వెబ్‌సైట్ : **https://baanknet.com/eauction-psb/bidder-registration** ఈ-వేలం పోర్టల్: **https://www.bankeauctions.com.** సందర్శించండి మరియు టోల్-ఫ్రీ నంబర్: +91-8291220220, మెయిల్ ID: support.baanknet.psballiance.com.

గమనిక: గెలుపొందిన బిడ్డరు వాహనం రిజిస్ట్రేషన్ పేరు మార్పు మరియు వాహనానికి సంబంధించిన అన్ని ఛార్జీలను చెల్లించాల్సి ఉంటుంది.

తేది : 07-07-2026
స్థలం : అనంతపురము

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC-61058, 2వ అంతస్తు, జూడియో షాపింగ్ మాల్ పైన, కళ్యాణదుర్గం రోడ్, అనంతపురము-515004.


03ATP27.qxd:03ATP27.qxd 11/07/26 11:11 PM Page 1

04ATP13.qxd:04ATP13.qxd 11/07/26 11:06 PM Page 1



# పీజీఆర్‌ఎస్‌తో ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతం

## - ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



ఆర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కాలువ

**కనేకల్లు జూలై 10 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్‌ఎస్) ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యుత్తమ వేదికగా నిలుస్తోందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కనేకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత రెండేళ్లలో రాయదుర్గం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చాలా సార్లు ప్రజా దర్బార్ నిర్వహించి 933 ఫిర్యాదులు స్వీకరించి 816 పరిష్కరించామన్నారు. వాటిలో ఆర్థిక, కుటుంబ, కోర్టు వివాదాలతో ముడిపడి ఉన్న కొన్నింటికి మాత్రం పరిష్కారం కాస్త ఆలస్యం అవుతుందన్నారు. భూ సంబంధిత సమస్యలే అధికంగా వస్తున్నాయని, వాటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని చెప్పారు. పీజీఆర్‌ఎస్ ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ముఖ్యమంత్రి స్థాయి నుంచి మండల స్థాయి అధికారుల వరకు, ప్రజాప్రతినిధులు కూడా వాటిని సమీక్షించే వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. త్వరత్వరగా సమస్యలు పరిష్కారం అవుతుండటంతో ప్రజలు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. తమ చేతుల మీదుగా వీటికి పరిష్కారం సూచిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రజలు సమస్యలతో ఇబ్బంది పడకుండా, సుఖసంతోషాలతో జీవించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పీజీఆర్‌ఎస్ వంటి సమర్థవంత మైన వ్యవస్థను అమలు చేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఈ వేదిక ద్వారా తెలియజేసి, ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వన్నారెడ్డి, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజు, ఆది, రైస్ మిల్ చంద్ర, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ప్రజలకు అండగా సీఎం సహాయనిధి ...

**మడకశిర టౌన్ జూలై 10 ప్రభాతవార్త**



చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి,మడకశిర నియోజకవర్గ అబ్జర్వర్ యనమల సుధాకర్..

పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తోందని సత్యసాయి జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే రాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి.మడకశిర నియోజకవర్గం అబ్జర్వర్ యనమల సుధాకర్ అన్నారు. శుక్రవారం మడకశిర పట్టణంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 195 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన ఆర్థిక సాయాన్ని 66 లక్షల 21 వేల రూపాయల చెక్కుల రూపంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి,మడకశిర అబ్జర్వర్ యనమల సుధాకర్ ల చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మడకశిర నియోజకవర్గం అబ్జర్వర్ యనమల సుధాకర్ లు మాట్లాడుతూ:పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది మెరుగైన వైద్య సేవలు పొందేందు కు సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు లు పేద ప్రజలకు సంక్షేమ పథకాలకు నిధుల కొరత లేకుండా ప్రజలకు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల మండల కన్వీనర్లు. సింగల్ విండో అధ్యక్షులు. మాజీ సర్పంచులు.మాజీ కౌన్సిలర్లు. నాయకులు. కార్యకర్తలు. లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

## - వెల్లువెత్తిన వినతులు - పరిష్కరిస్తామని ఎమ్మెల్యే జె.సి హామీ



ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జూలై 10 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి నియోజకవర్గం నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే వాటిపై వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా దర్బార్‌కు ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి సమస్యకు సత్వర పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోందని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. కొంతమంది పదవీ విరమణ పొందిన ఆర్టీసి కార్మికులు ఎమ్మెల్యేను కలిసి తమకు 2 వేల లోపే పింఛన్ వస్తోందని బయట ఉన్న వృద్ధులకు ప్రభుత్వం 4 వేల రూపాయలు పింఛన్ ఇస్తోందని తమకు పింఛన్ ఎక్కువ వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. ఆర్టీసి కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రజా దర్బార్ కార్యక్రమం చక్కని వేదిక అని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# కంపు..కంపు

- రహదారి పక్కనే వేస్తున్న కోళ్ల వ్యర్థాలు
- గ్రామంలోని చెత్త రోడ్డు ప్రక్కన వేస్తున్న వైనం
- చెత్త నుంచి సంపద కేంద్రాలు ఉన్నా వినియోగం శూన్యం
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం



రోడ్డు పక్కనే వేసిన చెత్తాచెదారం



రోడ్డు పక్కన వేసిన కొళ్ల వ్యర్థాలు

**పుట్లూరు, జూలై 10 ప్రభాతవార్త**

పుట్లూరు మండలంలోని ప్రధాన రహదారుల వెంట విచ్చలవిడిగా చెత్త, కోళ్ల వ్యర్థాలు పారబోస్తుండడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. మండలంలోని కడవకల్లు గ్రామ రహదారిపై ప్రయాణించే వాహనదారులు, సమీప ప్రాంతాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా కోళ్ల వ్యర్థాలను బహిరంగంగా పడేయడంతో పరిసరాలు కలుషితమవడమే కాకుండా ఈగలు, దోమలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గ్రామాల్లో పరిశుభ్రత కోసం చెత్త నుంచి సంపద కేంద్రాలు (వేస్టు వెల్త్ సెంటర్స్) ఏర్పాటు చేసినప్పటికీ, వాటిని సమర్థవంతంగా వినియోగించకుండా కొందరు క్లాప్ మిత్రలు రోడ్ల పక్కనే చెత్తను వేస్తుండటం గమనార్హం. దీనివల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారడంతో పాటు గ్రామాల పరిశుభ్రత దెబ్బతింటోందని ప్రజలు పేర్కొంటున్నారు. రోడ్ల పక్కనే చెత్త పేరుకుపోయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్తను నిర్దేశిత కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, రహదారుల వెంట చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, జులై 10 ప్రభాతవార్త**

ప్రజల సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కదిరి మున్సిపల్ పరిధిలోని 33వ వార్డు మూర్తి పల్లిలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు తీసుకొచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారమయ్యే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి దీర్ఘకాలిక సమస్యలను ప్రత్యేకంగా గుర్తించి వాటిని అత్యంత ప్రాధాన్యతతో త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కువశాతం పక్కాగృహాలు, పెన్షన్లు, లో ఓల్టేజీ సమస్యపై దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్, తహశీల్దారు రెడ్డి శేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తోపుదుర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన వెన్నపూస



తోపుదుర్తి ఆత్మారామిరెడ్డితో మాట్లాడుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

**అనంతపురం, జులై 10 ప్రభాతవార్త బ్యూరో**

వైఎస్సార్సీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి శుక్రవారం తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని తన నివాసానికి వెళ్లి, తోపుదుర్తి ఆత్మారామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు, టీడీపీ నాయకుల వైఖరి, రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం వెన్నపూస రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గారిపై హత్యాయత్నానికి పాల్పడిన ఘటనను పక్కదారి పట్టించేందుకు టీడీపీ నాయకులు డైవర్ట్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వాస్తవాలను మరుగునపరచే ప్రయత్నంలో భాగంగానే నిరాధార ఆరోపణలు చేస్తూ, వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని విమర్శించారు. తోపుదుర్తి కుటుంబం ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రజా కుటుంబమని పేర్కొన్న ఆయన, ఆ కుటుంబానికి ప్రజల పూర్తి మద్దతుతో పాటు వైఎస్సార్సీపీ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. అసత్య ప్రచారాలు, రాజకీయ కుట్రలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఎంత చేసినా సత్యమే చివరకు గెలుస్తుందని ఆయన అన్నారు.

# ఈఎఫ్‌ల సేకరణకు నేడు, రేపు స్పెషల్ క్యాంపులు

## - ఇప్పటివరకు 1,82,405 ఈఎఫ్‌ల డిజిటలైజేషన్ పూర్తి

## - ఈఆర్‌వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.మల్లికార్జునరెడ్డి



ఉరవకొండలోని ఒక పీఎస్‌లో బీఎల్‌వోతో మాట్లాడుతున్న ఈఆర్‌వో వి.మల్లికార్జునరెడ్డి

**ఉరవకొండ, జూలై 10 ప్రభాతవార్త**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)-2026 కార్యక్రమం ఇంటింటి సర్వే గడువు ఈనెల 14వ తేదీతో ముగియనున్న క్రమంలో ఎన్యుమరేషన్ ఫారాలు సేకరణ నిమిత్తం ఈనెల 11, 12 తేదీలు శని, ఆదివారాల్లో స్పెషల్ క్యాంపులను నిర్వహిస్తున్నామని ఉరవకొండ-149 అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.మల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలోని వివిధ పీఎస్‌ల పరిధిలో జరుగుతున్న సర్వేను తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఈఆర్‌వో వి.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ సమయం లేదు కనుక ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫారాలను పూరించి పాస్‌పోర్టు సైజు ఫోటోను జతచేసి బీఎల్‌వోలకు అందించి రసీదు పొందాలని వాటిని బీఎల్‌వోలు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి ఇవ్వకపోతే ఈనెల 21న ప్రచురించే డ్రాఫ్టు ఓటరు జాబితాలో పేర్లు నమోదు కావని, మళ్లీ ఓటరుగా నమోదుకై దరఖాస్తులు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆ దరఖాస్తులను విచారణ అనంతరం అర్హులైతే సెప్టెంబర్ 22న ప్రచురించే తుది ఓటరు జాబితాలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఓటరు ఇంటివద్ద నుండే ఎన్యుమరేషన్ ఫారాలు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలోని 2,26,187 మంది ఓటర్లకుగాను 2,24,494 మందికి ఎన్యుమరేషన్ ఫారాలు అందించి తిరిగి వారి నుండి 1,82,405 ఎన్యుమరేషన్ ఫారాలు స్వీకరించి బీఎల్‌వోల యాప్‌లో డిజిటలైజేషన్ పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడానికి బీఎల్‌వోలకు రాజకీయ పార్టీల బీఎల్‌ఏలు సహకరించాలని ఈఆర్‌వో వి.మల్లికార్జునరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్‌వో, తహశీల్దార్ పి.జి.అరుణ, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ జి.వరప్రసాద్ సిబ్బంది ఉన్నారు.

# చిత్రావతి తీరంలో అత్యాధునిక ఫుడ్ కోర్టు ప్రారంభం

## పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్



ఫుడ్ కోర్టును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తదితరులు

**పుట్టపర్తి, జూలై 10, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో చిత్రావతి నది తీర ప్రాంతంలో నూతనంగా నిర్మించిన అత్యాధునిక ఫుడ్ కోర్టును శుక్రవారం పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు సంయుక్తంగా ఘనంగా ప్రారంభించారు. వేదమంత్రాల నడుమ రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలనతో ఫుడ్ కోర్టును అధికారికంగా ప్రారంభించిన అనంతరం, అక్కడ ఏర్పాటు చేసిన వివిధ ఆహార స్టాళ్లను సందర్శించి, అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలు, సౌకర్యాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, పుట్టపర్తి ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపు పొందిందని, దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు, పర్యాటకులు, స్థానిక ప్రజలకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహార సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిత్రావతి నది పరిసర ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందని, ఈ ఫుడ్ కోర్టు ఆ దిశగా ఒక కీలక అడుగుగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, చిత్రావతి తీరంలో ఆధునిక ఫుడ్ కోర్టు ఏర్పాటుతో స్థానిక ప్రజలకు, సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు యువతకు, స్థానిక వ్యాపారులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు, తహసీల్దార్ సంహిత, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సమావేశంలో కేంద్ర మంత్రితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జులై 10 ప్రభాతవార్త**

కేంద్ర విమాన యాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడును ఎమ్మెల్యేలు కూన రవికుమార్, బూర్ల రామాంజినే యులుతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా అభివృద్ధితోపాటు శింగనమల నియోజకవర్గానికి సంబంధించిన వ్యవసాయం, ఇరిగేషన్ ప్రాజెక్టులు, గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కేంద్ర నిధుల వినియోగంపై చర్చించారు.

# శింగనమల చెరువులోకి అనంత మున్సిపాలిటీ నీరు

## - కలుషిత నీటితో చనిపోతున్న జిలేబీ చేపలు - ఆందోళన వ్యక్తం చేస్తున్న మత్స్యకారులు





చెరువు ఒడ్డున మృతి చెందిన జిలేబీ చేపలు ,శింగనమల చెరువులోకి చేరుకున్న కలుషిత నీరు

**శింగనమల, జులై 10 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీరంగరాయల చెరువుకు గత కొద్ది సంవత్సరాలుగా అనంతపురం మున్సిపాలిటీ నీరు వచ్చి చేరుతుండటంతో వర్షానికి వచ్చిన నీరు కలుషితమై చెరువులోని జిలేబీ చేపలు కుప్పలుగా చనిపోయి నీటిలో తేలుతూ ఒడ్డుకు కొట్టుకు వస్తున్నాయని మత్స్య కారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని రెండో అతిపెద్ద చెరువు అయిన శింగనమల చెరువులోని చేపలు అంటే జిల్లా వ్యాప్తగానే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనే కాకుండా మంచి గిరాకీ ఉండటంతో వ్యాపారస్తులు కొనేందుకు ఎగబడేవారు. అయితే అదంతా గతం ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ నీరు చెరువులోకి చేరుతుండటంతో నీరు కలుషితమై చేపలు పెద్దఎత్తున చనిపోతున్నాయని, కట్ల, రోప్ చేపలు ఎగుమతికి కూడా ఉండటం లేదని వ్యాపారస్తులు అంటున్నట్లు మత్స్యకారులు వాపోతున్నారు. అనంత మున్సిపాలిటీ నీరు శింగనమల చెరువులోకి నేరుగా చేరకుండా అధికారులు చెరువుపైన సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ఏర్పాటు చేసి అందలో నీటిని ఫిల్టర్ చేసిన తర్వాత నీటిని వదలాలని మత్స్య కారులు కోరుతున్నారు. చెరువుపై ఆధార పడి దాదాపు 400 కుటుంబాలు బతుకుతున్నాయని, అయితే సంవత్సరాలుగా చేపలు తగిన ఉత్పత్తి లేక ఎదుగుదల లేక తీవ్రంగా నష్టపోతున్నామని, ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు స్పందించి కలుషిత నీరు చెరువులోకి రాకుండా చూడాలని మత్స్యకారులు కోరుతున్నారు.

# భరోసాకు ఓ లెక్కుంది..బియ్యానికి ఓ కిక్కుంది..!





వీధుల్లో సాగుతున్న చౌక బియ్యం వ్యాపారం , యాడికి నుంచి డోన్‌కు తరలిపోతున్న చౌకబియ్యం

**యాడికి(తాడిపత్రి), జులై 10, ప్రభాతవార్త:**

గత ఆరు నెలలుగా నిద్రావస్థలో ఉన్న చౌక బియ్యం వ్యాపారం ఈ జులై నెలలో మళ్లీ పురుడు పోసుకుంది. ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి బదిలీ వార్త బహిర్గతం కావడంతోనే అక్రమ బియ్యం వ్యాపారులు పాచికలు కదపడం ప్రారంభించారు. ఆయన ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం సందిగ్ధంలో పడిపోవడం, సీఐ పని ఒత్తిడిలో ఉండి సిబ్బందిపై ఆధారపడటంతో కింది స్థాయి సిబ్బందిలో కొందరిని ప్రలోభానికి గురిచేసి అక్రమ వ్యాపారులు తమ పనిని జోరుగా కానిచ్చేస్తున్నారు. పౌరసరఫరాల శాఖ, విజిలెన్స్, రెవెన్యూ శాఖల నుంచి దక్కిన భరోసాకు ఓ లెక్కుందని, బియ్యం వ్యాపారంలో ఉన్న కిక్కును వదులుకోలేమని చౌక బియ్యం వ్యాపారులు బాహాటంగా చెప్పుకోవడం విశేషం. ప్రతి నెల వెయ్యి క్వింటాళ్లకు పైగా యాడికి మండలం నుంచి డోన్‌కు ఆటోల్లో తరలించేలా, జిల్లా సరిహద్దు దాటగానే వచ్చే గ్రామాల్లో నిల్వ ఉంచి పెద్ద వాహనాలతో సుదూర ప్రాంతాలకు తరలించేలా వ్యాపారులు పన్నాగాలు పన్నినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా చౌక దగా తిరిగి ప్రారంభమవడంతో ఆ వ్యాపారాన్ని నమ్ముకున్న వ్యాపారులు, దళారులతో పాటు వ్యాపారులతో నెల మామూళ్ల పబ్బం గడుపుకునే వివిధ శాఖల్లోని అధికారులకు, కొందరు వ్యక్తులకు కూడా ఊపిరి పోసినట్లైంది. విజిలెన్స్‌లో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఓ మహిళా అధికారి తాడిపత్రి ప్రాంతంలోని చౌక బియ్యం వ్యాపారస్తులో దడ పుట్టిస్తోందని, యాడికి వైపు కూడా ఆమె దృష్టిసారించనున్నట్లు విజిలెన్స్ శాఖలో చర్చనడుస్తోంది.

# ఈ దొంగ రూటే సపరేటు...!




దొంగ ఉపయోగించిన వివిధ వాహనాల నెంబర్ ప్లేట్లు



దొంగతనాలకు ఉపయోగించిన సామాగ్రి

**మొదటిపేజీ తరువాయి...** డీఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. బెంగళూరు సిఎస్ఆర్ పాల్యం ప్రాంతానికి చెందిన నాగరాజు ఆనంద్ షాపింగ్ మాల్స్‌ని టార్గెట్గాచేసుకొని దొంగతనాలకు గత ఐదేళ్లుగా పాల్పడుతున్నాడు. ఇళ్లలో దొంగతనం చేస్తే కష్టపడి సంపాదించిన సొమ్ము పోతే పేదవాళ్లు బాధపడతారని భావించిన దొంగ ధూమ్ సినిమా తరహాలో షాపింగ్ మాల్స్‌లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇతనిపై ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల్లో దాదాపు 33 కేసులు ఉన్నట్లు తెలిసిందన్నారు. గతనెల 27న అనంతపురంలోని డ్రెస్ సర్కిల్లో దొంగతనం జరిగిందన్నారు. ఈ కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించిన పోలీసులు చాకచక్యంగా దొంగను పట్టుకున్నారు. దర్యాప్తు చేపట్టి, ఒకటో పట్టణ పోలీసులు అరెస్ట్ చేసారు.

# వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్న ప్రజా ప్రతినిధులు

**మొదటిపేజీ తరువాయి...** ఉద్యోగులు, పదవీ విరమణ ఉద్యోగులు, పల్లెల నుంచి పిల్లల్ని చదివించుకోవడానికి వచ్చిన తల్లిదండ్రులు, ఇతర వర్గాలు ఎందరో నివాసం ఉంటున్నారు. ఈ పరిస్థితుల్లో నిన్నటి రోజు సభ్య సమాజం తలదించుకునే విధంగా ప్రజా ప్రతినిధులు నోటికి వచ్చినట్లు మాట్లాడుకున్నారని, డెడ్‌లైన్లు పెట్టి హెచ్చరికలు చేసుకున్నారని, రాళ్లు, మద్యం బాటిల్స్ పెట్టుకుని దాడులకు యత్నించారని ఆయన ఆరోపించారు. ఈ విధంగా ఇష్టాను సారం బూతులు తిట్టుకున్న వారికే చంద్రబాబు, జగన్‌లు టికెట్లు ఇస్తున్నారని ప్రజా ప్రతినిధులు ముఠాలుగా మారి వ్యవహరిస్తున్న తీరు వల్ల సామాన్యులు బలవుతున్నారని 1989 నుంచి ఇప్పటి వరకు ఫ్యాక్షన్ రాజకీయాల వల్ల వందల కుటుంబాలు నష్టపోయారని, ముఖ్యంగా బలహీన వర్గాల వారు నష్టపోయారని ఆయన విమర్శించారు. తాడిపత్రి మొదలు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజా ప్రతినిధులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, పోలీసు యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తాడిపత్రి మొదలు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎందరో నాయకులు అసభ్యంగా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన చెబుతూ రాప్తాడులో వారిద్దరిని తాడిపత్రిలో ఇద్దరి నాయకులను వదిలి పెట్టాలని, మిగతా వారిని అక్కడ లేకుండా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాప్తాడులో నేనే రింగ్ ఏర్పాటు చేస్తానని, రెండు పార్టీల ఇద్దరు నేతలు ఏ విధంగా వ్యవహరిస్తారో చూస్తానని నేతల తీరు వల్ల సామాన్యులు నష్టపోతున్నారని ఆయన వెల్లడించారు. ఏదో విమర్శించారు. సోషల్ యాక్టివిస్టులపై కేసులు పెట్టి రాష్ట్రంలోని వివిధ స్టేషన్లకు తిప్పుతున్నారే.. నోటికి వచ్చినట్లు దుర్భాషలాడుతున్నప్రజా ప్రతినిధులపై ఏమి చర్యలు తీసుకున్నారని రిజర్వేషన్ పోరాట సమితి నేత బి.సి.నాగరాజు ప్రశ్నించారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ప్రజా ప్రతినిధులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని, సోషల్ మీడియా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.